

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం । 1 । అక్టోబర్ । 2023 । పేజీలు : 7


## ఆలయ భూముల పరిరక్షణ కే డిజిటల్ సర్వే

### – డిజిటల్ సర్వే అధికారి వంశీధర్



**హుజూర్‌నగర్,సెప్టెంబర్31,మనంన్యూస్:** దేవాలయాల భూముల పరిరక్షణకే అన్ని దేవాలయాలకు చెందిన భూములలో డిజిటల్ సర్వే చేస్తున్నట్లు డిజిటల్ సర్వే అధికారి వంశీధర్ అన్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంకు చెందిన భూముల డిజిటల్ సర్వే కార్యక్రమం శనివారం బూరుగడ్డ, గోపాలపురం గ్రామాల్లో రైతులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేవాలయ పరిధిలో ఉన్న భూములకు సర్వే చేసి వాటికి హద్దు రాళ్ళను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, మండల సర్వేయర్లు రోజన్‌కుమార్, నరేష్, గౌస్, ఆలయ పాలకమండలి సభ్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి




**ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 30 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గృహ లక్ష్మీ పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ఆస్తులు లేకపోయిన సొంత ఇల్లు ఉండాలనే ప్రతి పేద వాడి కలఅని, 75 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. ఎన్నో దశబ్దాల ఎదురు చూపుల అనంతరం ప్రభుత్వం ప్రజల సొంత కల సహకారం చేస్తుందని, దానికి నిదర్శనమే గృహలక్ష్మీ పథకమని, దీంతో వేలాదిమంది మహిళలు సొంతింటి కల నేరవేరబోతుందన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్ ఎస్, చివ్వెంల, పేట రూరల్ మండలలాకు సంబంధించి సూమారు 1500 మంది మహిళా లబ్ధిదారులకు మంత్రి స్వయంగా మంజూరు పత్రాలను పంపిణి చేపట్టారు. అంతకు ముందు, మంత్రి జగదీష్‌రెడ్డి మహిళలు పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, వివిధ మండాలల ఎంపిపి, జడ్పిటీసిలు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, తదితరులు పాల్గోన్నారు.

**గృహలక్ష్మీ పథకం అమలులో బిఆర్ఎస్ నాయకుల బాహాబాహీ**

ఆత్మకూర్ఎస్ మండల పరిధిలోని నిమ్మికల్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన గృహలక్ష్మీ లబ్ధిదారుల మంజూరు పత్రాలను మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్వయంగాఅందజేశారు. ఇదే క్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి కొంతమంది లబ్ధిదారులకు పంపిణి చేసి అక్కడి నుండివెళ్లిపోగానే కందగంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారుల ముందే ఘర్షణకు దిగారు. కందగట్ల సర్పంచ్ ముద్దం శేషమ్మ కూమారుడు మధుసుధన్‌రెడ్డి ఏటువంటి ప్రోటోకాల్ పాటించకుండా లబ్ధిదారులకు పత్రాలను పంపిణి చేయడంతోపాటు తన వర్గానికే గృహలక్ష్మీ పథకాన్ని వర్తింప జేస్తున్నారనే పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొల్లె జానయ్య స్టేజీపై ప్రశ్నించడంతో ఊగిపోయిన ఆ పార్టీ నాయకులు తన సహచరులతో గొడవకు దిగి రసాబాస చేశారు. అదేవిధంగా కొత్తతండాకు చెందిన కొంతమంది సొంత ఇల్లు ఉన్నావారికే గృహలక్ష్మీ పథకం అమలు చేస్తున్నారని, నిరసిస్తు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిపై మహిళలు తిరగబడ్డారు. అంతేకాకుండా పాతర్లపహడ్ స్టేజీ వద్ద దంతాలపల్లి సూర్యాపేట రహదారిపై ముళ్ల కంచె వేసి ఆందోళన చేపట్టారు.



## బిఆర్ఎస్ పార్టీలో బడుగుబలహీన వర్గాలకు చోటులేదు

....తన భర్త డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యకు ప్రాణహాని ఉంది

....బడుగులకు రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాడతాం

...గులాబి పార్టీ సభ్యత్వానికి 100 మందితో కలిసి రాజీనామ చేస్తున్నట్లు ప్రకటన

...విలేకరుల సమావేశంలో: 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక



**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 30 మనం న్యూస్:** బడుగుబలహీన వర్గాల ప్రజల అభివృద్ధికోసం పని చేస్తున్నామని చెప్పుకునే భారత రాష్ట్రీయ సమితి(బిఆర్ఎస్) పార్టీలో కనీస గౌరవం లేకపోగా ఇదేమని ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు నమోదు చేసి భయబ్రాంతులకు గురి చేస్తున్నారని దీనిలో భాగంగానే తన భర్త ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యాయాదవ్‌పై మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని, సొంత పార్టీ నేతనే ఇబ్బందులకు గురి చేస్తున్నా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగడం అసాధ్యమని భావించి ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక అన్నారు. శనివారం గాంధీనగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గడిచిన 9 ఏండ్లుగా పార్టీ కోసం తన భర్తతో పాటు తాను ఎంతో కృషి చేశామని, దానికి ప్రతిఫలంగానే..


2లో...


## ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఎం సి సి టీములకు సూచించారు. శనివారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎం సి సి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుపరిచే ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, సర్వైవల్ స్టాటిస్టికల్ టీమ్, వీడియో సర్వైవల్ టీమ్, వీడియో వీవింగ్ టీములకు సంబంధించిన అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ పరిశీలకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారులు సరైన శిక్షణ పొంది ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి కృషి చేయాలని, అందుకు తగిన విధంగా శిక్షణ అవగాహన పొందాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఎవరూ అతిక్రమించకుండా చూడాలని, ఎన్నికల కోడ్ అమలు లోనికి వచ్చిన క్షణం నుండే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోనికి వస్తుందని, అందుకు గాను ఎన్నికల నిబంధనలను పాటించే విధానంపై ఈరోజు నుండే ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని, అందుకు మీరు నియోజకవర్గం, మండల స్థాయిలలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎన్నికల నిబంధనలు, సమాచారం మీ వద్ద ఉండాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన పెంచుకోవాలని, ఎలక్షన్ విధుల పట్ల సీరియస్ ఎఫర్ట్ పెట్టాలని, మీతో నియమింపబడిన సహ అధికారులతో మంచి అవగాహన పెంపొందించుకోవాలని, ముందస్తుగా ఎలక్షన్ డమ్మీ వర్క్ చేసేలా మీ కార్యాచరణ ఉండాలని, ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన మొదటి రోజు నుండే 100 శాతం పనులు మొదలుపెట్టేలా సిద్ధం కావాలని, ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించేలా పనితీరు పెంపొందించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్తు, టాయిలెట్లు, మంచినీరు, ఫర్నిచర్, వసతులు పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, నోడల్ అధికారులు, జిల్లా కలెక్టర్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకులు కడారి నరసింహారెడ్డి, రావి హరినాథ్ రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

–శివాలయం అభివృద్ధికి పాలకవర్గం పని చేయాలి – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్31,మనంన్యూస్:** పట్టణంలోని శ్రీ పార్వతి భీమాలింగేశ్వరస్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొనగా ఆయన సమక్షంలో దేవదాయ శాఖ అధికారులు నూతన పాలకవర్గ కమిటీ చైర్మన్‌గా బెల్లంకొండ అమర్(సోమలింగం), ధర్మకర్తలుగా చీకాకోళ్ళ శ్రీనివాసచారి, శీలం సైదులు, పెద్ది పుష్ప, బొప్పని రాము, ఎక్స్ ఆఫీషియో మెంబర్‌గా అర్చకులు రెంటాల రవిశర్మ చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి సాంప్రదాయబద్ధంగా నిర్మిస్తుందన్నారు.



నూతనంగా ఎన్నికైన పాలకవర్గ ధర్మకర్తలు శివాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎండోమెంట్ జిల్లా పరిశీలకు ఈ. రమేష్, ఈవో గుజ్జుల కొండారెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, సీత, రామకృష్ణ, నాయకులు, కౌన్సిలర్లు, భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్31,మనంన్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ కాలనీ 13వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 100కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. అర్హులైన వారందరికి గృహలక్ష్మీపథకం ద్వారా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలు పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,వార్డు ఇంఛార్జ్ భూక్య చంద్రమౌళి, మీసాల కిరణ్, పార్టీలో చేరిన వారిలో బరిగెళ ఏసుపాదం, రవి, మస్తాన్; రాజేష్, రాజు, చిన్ని, మహేష్, నల్లయ్య, మోహన్, జ్యోతి, జయమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజ మార్గదర్శకులుగా ఉండాలి

– ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ డా. పశ్య శ్రీనివాసరెడ్డి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్31,మనంన్యూస్:** ప్రతి విద్యార్థి కళాశాల స్థాయి నుండే విలువలతో కూడిన విద్యను నేర్చుకుని సమాజ నిర్ధేశకులుగా ఉండాలని ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ డా. పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థిలో ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి వెలికి తీసి ఉన్నత లక్ష్యాలు సాధించి సమాజంలో మంచి వ్యక్తిగా రాణించాలన్నారు. అనంతరం విద్యార్థినివిద్యార్థుల చే నిర్వహించిన పరిచయ కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ




కళాశాల ప్రిన్సిపల్ మట్టపల్లి రవీందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలు, అధ్యాపకులు కనకాంబర్‌కుమార్, శ్రీనివాస్, సీహెచ్ సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో బడుగుబలహీన వర్గాలకు చోటులేదు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి జగదీష్‌రెడ్డి రాత్రికిరాత్రే 71 భూకబ్జా కేసులు పెట్టి వేదిస్తున్నాడని విమర్శించారు. బిసి నేత అయిన జానయ్య బహుజన వాధాన్ని గట్టిగా వినిపించి రాజ్యాధికారం కోరుతు అవకాశం వస్తే తానే రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పడంతో ఒక్కసారిగా మంత్రి జగదీష్‌రెడ్డి ఆ విషయాన్ని జీర్ణించుకోలేక ఎలాగైన జానయ్యపై బురద జల్లాలనే నేపథ్యంతో పోలీసులతో కుమ్మక్కై తప్పుడు కేసులు పెట్టించారని తెలిపారు. ఇప్పటికే వట్టె జానయ్య పలు సందర్భాలలో సోషల్ మీడియా వేధికగా ఎవరివైన భూములను అక్రమంగా ఆక్రమించి ఉంటే తిరిగి వారి భూమిని వారికి ఇస్తానని చెబుతున్నామని అన్నారు. తన భర్త ప్రాణాలకు బిఆర్ఎస్ పార్టీలో కొందరి నాయకుల వలన హానీ ఉందని, జానయ్యయాదవ్‌కు ఏదైనా జరిగితే పూర్తిగా ప్రభుత్వానిదే బాధ్యత అని తెలిపారు. తనను కౌన్సిలర్‌గా గెలిపించిన ప్రజల కోరిక మేరకు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయకుండా వార్డు అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. తనతోపాటు మరో 100 మంది సుధీర్ఘకాలం బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. అలాగే వట్టె జానయ్యయాదవ్ రాజీనామ విషయమై ఇంకా ఏనిర్ణయం తీసుకోలేదని, ఓ ప్రశ్నకు బదులిచ్చారు. తాము రాబోయే రోజుల్లో పూర్తి స్థాయిలో ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత ఏ పార్టీలో చేరుతామనేది మీడియా సమక్షంలోనే వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. అనంతరం ఆమె నివాస సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహ శోభయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాంద్‌పాషా, కుంభం వెంకన్న, ఆవుల అంజయ్య, లింగాల సైదులు, మోదాల సైదమ్మ, చింతకాయల అంజయ్య, సైదులు, వల్లాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్పీలు

**తిరుమలగిరి, సెప్టెంబర్30(మనం న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటి రిసోర్స్ పర్సన్‌గా పని చేస్తున్న ఆర్పీలందరికి గౌరవ వేతనం రెండు వేల రూపాయలు పెంచినందుకు గాను తిరుమలగిరి మున్సిపాలిటిలోని ఆర్పీల యూనియన్ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌లకు శనివారం తెలంగాణ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. వేతనాలు పెంపుకు కృషి చేసిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దూపటి రవి, సందీప్‌నేత, యాకూబ్‌నాయక్, ఆర్పి యూనియన్ అధ్యక్షురాలు నిర్మాల పద్మ, ప్రధాన కార్యదర్శి విమల, ఆర్పీలు మాణిక్యమ్మ, విజయ, జ్యోతి, రమా, లక్ష్మి, నాగేంద్ర, సుకన్య, కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా సహకార సంఘం మహాజన సభ

**తుంగతుర్తి, సెప్టెంబర్30(మనం న్యూస్):**

తుంగతుర్తి మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంఘం నందు శనివారం నిర్వహించిన మహాజన సభకు సొసైటి చైర్మన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 2023 వరకు (ఆరు నెలలు) సొసైటి 12కోట్ల 50లక్షల రూపాలయ ఆర్ధిక లావాదేవీలు నిర్వహించడం జరిగింది. సొసైటి పరిధిలోని రైతులకు ఇప్పటి వరకు దాదాపుగా పదివేల యూరియా బస్తాలు, రెండు వేల డీఏపీ బస్తాలు అందించడం జరిగిందన్నారు. కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఈవో వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్లు రామచంద్రు, మల్లయ్య, మజీదు, బిక్షంరెడ్డి, రామనర్సయ్య, ఇదప్ప, పూలమ్మ, యాకయ్య, రవీందర్‌రెడ్డి, యాదగిరి, మహేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్ధమైన నల్గొండ ఐటీ హబ్

- ఫలించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కృషి
- అక్టోబర్ 2న అభివృద్ధి పనులు ప్రారంభించనున్న కేటీఆర్



**నల్గొండ, సెప్టెంబర్ 30 (మనం ప్రతినిధి) :** నల్లగొండ టౌన్ సెప్టెంబర్ 30( ప్రభ న్యూస్) గత 25 సంవత్సరాలుగా నల్లగొండ గోసటిల్లిందని నేడు 1400 కోట్లతో నలగొండ నలుమూలల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. రేపు నల్లగొండకు పట్టణ అభివృద్ధి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నల్గొండలో జరిగిన అభివృద్ధి పనులు జరగబోతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన వేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రులకు జిల్లా ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. పట్టణాలు గ్రామాల నుండి ప్రజలు భారీ ఎత్తున జన సమూహం రావడం జరుగుతుందన్నారు. కెసిఆర్ సహకారంతో కలవకుంట్ల తారక రామారావు ఆశీస్సులతో 1300 నుండి 1400 కోట్ల నిధుల తో నలగొండ అభివృద్ధి జరుగుతుందన్నారు. అందులో ఇప్పటికీ పూర్తి అయిన పనులను చూసి నలగొండ ఇంతగా మారిందా అని ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని ఎవరి ఊహించని తిరిగా నల్గొండ నలుమూలల అభివృద్ధి జరుగుతున్నదని పేర్కొన్నారు. హైదరాబాదులో ఉన్న గచ్చిబౌలి, మాదాపూర్ కి పోయినప్పుడు మా నల్లగొండ ఈ విధంగా మారితే బాగుండేది అనుకునేవారు మనసులున్న మాట ప్రకారం ఈరోజు నల్లగొండ ఆ విధంగా పనులు జరుగుతున్నాయని పల్లెలు అన్ని పట్టణాలు అయినాయి పట్టణాలు సిటీ గా మారాయని భవిష్యత్తులో నల్లగొండ సిటీ ఆవబోతున్నది తెలిపారు. ఇంత అభివృద్ధికి నవాకరినన్తున్న వంత్రులకు నల్లగొండకు కేటీఆర్ వస్తున్న సందర్భంగా నల్లగొండ నియోజక ప్రజలు స్వచ్ఛందంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడానికి నలగొండ ఎన్.జి కళాశాలకు రాబోతున్నారని అన్నారు. దాదాపు 903 కోట్లతో ప్రారంభాలు శంకుస్థాపనలు ఫౌండేషన్ ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంతగా నలగొండ పునర్నిర్మాణం జరుగుతున్న సందర్భంగా నల్లగొండ చరిత్ర మారుతున్న సందర్భంగా మార్పుని దృష్టిలో పెట్టుకొని నల్గొండ నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని యువకుల జీవితాలలో వెలుగు నింపే దేవాలయం ఐటి హబ్ ప్రారంభం కాబోతున్న సందర్భంగా యువత అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. అభివృద్ధికి సహకరిస్తున్న కెసిఆర్ కారు గుర్తుకే ఓటేసి ఆదరించాల్సిన అవసరం ఉన్నదని నల్గొండ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ మీ సేవకుడిగా రక్షకుడుగా ఉంటున్నానని ఇదేవిధంగా అభివృద్ధి పనులు కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు.

**అక్టోబర్ 2న కేటీఆర్ ప్రారంభించనున్న పనులు**

మర్రి గూడ బైపాస్ జంక్షన్, ఐటి హబ్, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్, 90 కోట్లతో నిర్మించిన ఐ.టి.హబ్, మర్రిగూడ బైపాస్ వద్ద118 కోట్లతో చేపట్టిన డివైడర్స్,లైటింగ్, జంక్షన్ అభివృద్ధి పనులు, 87 కోట్లతో అంతర్గత రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, సుమారు10 కోట్లతో నిర్మాణం చేసిన సమీకృత వెజ్, నాన్ వెజ్, ఫ్రూట్స్ ,ఫ్లవర్ మార్కెట్ ప్రారంభం, క్లాక్ టవర్ సెంటర్ వద్ద 234 కోట్లతో చేపట్టనున్న కళాభారతి, ఉదయ సముద్రం ట్యాంక్ బండ్, వల్లభరావు చెరువు నెక్లెస్ రోడ్, ఐటి హబ్ నుండి ట్యాంక్ బండ్ రోడ్, ఛాయా సోమేశ్వర, పచ్చల సోమేశ్వర దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, 216 కోట్లతో చేపట్టిన యు.జి.డి పనులు, త్రాగునీటి కోసం 56 కోట్ల రూపాయలతో పట్టణం లో మిగిలిన ప్రాంతాలకు తాగునీటి సరఫరా పనులు, ఆరు సూట్లతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి అతిథి గృహం, కార్యాలయ భవనం, ఎన్.జి. కళాశాలలో 36 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం ఎన్జీ కళాశాలలో 80 వేల మంది తో ప్రగతి నివేదన సభ

# అనుబంధ రహదారిని బి.టీ రోడ్డుగా మార్చాలని వినతి



**మర్రిగూడ, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** మండలంలోని అజిలాపురం, నర్సింహ్మా పురం గ్రామాల అనుబంధ రహదారిని బి. టీ రోడ్డుగా మార్చాలని మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి వినతిపత్రాన్ని మెగావత్ చందు నాయక్ అందజేశారు. అజిలాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆవాస గ్రామం నర్సింహ్మా పురం రోడ్డు సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని కలిసి సేవ సమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని మెగావత్ చందు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ అజిలాపురం గ్రామం నుండి నర్సింహ పురం మీదుగా నర్సింహ పురం గేటు మెయిన్ రోడ్డు వరకు రోడ్డు పూర్తిగా కంకర తేలిపోయి రవాణా సౌకర్యానికి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని,ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం, అధికారులు ,ప్రజాప్రతినిధులు గుర్తించి నర్సింహ్మాపురం రోడ్డును బి.టి రోడ్డుగా మార్చలన్నారు

# మర్రిగూడ ఏమార్వో పై ఏసీబీ దాడులు



**మర్రిగూడ,సెప్టెంబర్ 30(మనం న్యూస్ ):** మండలంలో తహసీల్దార్ గా విధులు నిర్వహింస్తున్న మహేందర్ రెడ్డి, అనేక అవినీతి ఆరోపణలు ఎదురుకుంటున్న సందర్భంగలో , ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే, సమాచారంతో ఏసీబీ బృందాలు రంగంలోకి దిగాయి. ప్రస్తుతం మహేందర్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఒక నెల క్రితమే బదిలీపై మర్రిగూడ మండలానికి తహసీల్దార్ బాధ్యతలు తీసుకున్నారు.ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల దృశ్య మర్రిగూడ తహసీల్దార్ మహేందర్ రెడ్డిపై ఏసీబీ దాడులు జరుతున్నాయి.ఓ బృందం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయం నందు కూడా సోదాలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిని గంటల తరబడి అధికారులు విచారిస్తున్నారు. బినామీ పేర్ల మీద, బంధువుల పేర్ల ఉన్న ఆస్తుల వివరాలను సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. తహసీల్దార్ మహేందర్ ఇంట్లో ఒక ట్రంక్ పెట్టెలో కట్టల కొద్ది నోట్ల కట్టలు దొరికినట్లు తెలుస్తుంది . సుమారు రెండు కోట్లకు పైగా ఆ నగదు ఉన్నట్లు తెలుస్తుంది. తహసీల్దార్ మహేందర్ రెడ్డి ఇంట్లో కిలోల కొద్ది కూడా బంగారం బయటపడ్డట్లు విశ్వసనీయ సమాచారం. భారీ ఆస్తులను కూడా వెలికితీసినట్లు తెలుస్తుంది.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మిత్రులు



**వలిగొండ, సెప్టెంబర్ (మనం న్యూస్):**

మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన తుర్కపల్లి సురేష్ కుటుంబానికి సురేష్ మిత్రులు పూర్వ విద్యార్థులు 96- 97 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు విదేశాలలో ఉన్న మిత్రులు తమ వంతు సహాయంగా 45 మంది పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సురేష్ కుటుంబానికి ఒక లక్షా నూట పదహారు రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, రమేష్, వంగాల లింగస్వామి, రఫీ, కోనపూరి శ్రీశైలం, మోటే లింగస్వామి, నాగేశ్వరరావు, బర్ల వెంకటేశం, బర్ల నాగరాజు, మమత, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేత

**చండూరు- సెప్టెంబర్ 30( మనం న్యూస్) :**

చండూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు లిగృహలక్ష్మి పథకంలి క్రింద ఇండ్లు మంజూరు చేయాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అధికార పార్టీ నాయకుల పైరవీలకు తావు లేకుండా అర్హులైన అందరికీ అందాలని కమిషనర్ గారి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో %×చీఖజ% మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు లిఎండి రఫీ,లి చండూర్ మున్సిపల్ బిసి సెల్ అధ్యక్షులు లిగండూరి నరసింహ లిలి లిముదిరాజ్,లిలి ప్రధాన కార్యదర్శి లిఇడికూడ నరేందర్లి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు లికర్నాటి శ్రీనివాసులులి లి, వేంపాటి సంతోష్లి , తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి



**మోత్కూర్- సెప్టెంబర్ 30( మనం న్యూస్) :**

మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీవిద్యానికేతన్ పాఠశాల వీధిలో శనివారం11వార్డు కౌన్సిలర్ గుర్రం కవితలక్ష్మీనరసింహారెడ్డి,సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు వారితోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మేగారెడ్డి,10వ వార్డ్ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి,మొరిగాల వెంకన్న,మొరిగాల రాజు,మొరిగాల శ్రీనివాస్,మొరిగాల మహంకాళి, మొరిగాల అశోక్,చిలుకూరి యాదయ్య,మల్లెబోయిన నర్సింహా,గోపాల్దాసు బిక్షం..పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు 18000 వేతనం చేయాలని ర్యాలీలు



**నాంపల్లి :** మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మానవహారం రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సమ్మెలో భాగంగా ఈరోజు తహసిల్దార్ కార్యాలయం నుండి నాంపల్లి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూలి కనీస వేతనం అమలు అయ్యేంతవరకు ఉద్యమము ఆగదని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ప్రమాద బీమా ఐదు లక్షలు కేటాయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని అరులైన ఆశాలని ఏ.ఎన్.ఎం,లుగా జి.ఎన్.ఎము.లుగా ప్రమోషన్ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఆరు రోజుల నుండి సమ్మె కొనసాగుతున్న కనీస ప్రభుత్వం మెద్దు నిద్ర వీడి తక్షణమే ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లిఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల ఉపాధ్యక్షురాలు ఏద్దుల కవిత, మండల ప్రధాన కార్యదర్శి మెగావత్ సునీత,జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, మమత, అరుణ, సునీత, శోభ, యాదమ్మ, అనిత, జ్యోతి, విజయలక్ష్మి, నీలిమ, రజిత, రాధిక, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి



**వలిగొండ, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ వారసత్వాన్ని కొనసాగించాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని కొనసాగించాలని అరుణ జ్యోతి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పిలుపునిచ్చారు. మొగిలిపాక గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ను పట్టిపీడిస్తున్న నైజాం సర్కార్కు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులు ముద్దసాని వెంకట నరసింహారెడ్డి, వారాల లచ్చయ్య, యాసబుగ్గ రాంరెడ్డి, ఇలాంటి వారు ఈ ఊరికి వన్నెతెచ్చారని, వాళ్ళ వారసత్వాన్ని కొనసాగించాలని ఆమె పిలుపునిచ్చారు. నేటి పాలకులు ప్రజలను మోసగిస్తూ ప్రజలపై భారాలను మోపుతూ నిత్యవసర వస్తువుల సరుకులను గ్యాస్ పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని, ప్రజా సమస్యలు ఇల్లు, ఇళ్ల స్థలాలు పెన్షన్స్ డబల్ బెడ్రూం ఇండ్ల సాధనకై పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షులుగా మొగిలి పాక గోపాల్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షులు అప్పం రామేశ్వరి, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తిరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, వెల్మకన్నె బాలరాజు, తుర్కపల్లి ఉపసర్పంచ్ సభ ప్రారంభానికి ముందు సిపిఎం శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ జెండా ఆవిష్కరించడం జరిగింది. జక్క రాఘవరెడ్డి, సంగి శ్రీనివాస్, మొగిలిపాక జహంగీర్, మర్ల నరసింహ, దోనూరి నిర్మల, కల్లూరి నాగమణి, రేష్మ, కోత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం..

## – టీజేయూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు

**భువనగిరి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం టీజేయు జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించింది జర్నలిస్టులేనని ఆయన అన్నారు. టీజేయు ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి చింతకింది కృష్ణ సభ అధ్యక్షులుగా వ్యవహరించిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. జర్నలిస్టులకు రావలసిన న్యాయమైన డిమాండ్లలో అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మరియు హెల్త్ కార్డులు కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని, జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని దానికి ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలన్నారు. 15 సంవత్సరాల పైబడిన జర్నలిస్టులకు 15,000 రూపాయల పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని, 10 లక్షల రూపాయలతో కూడిన ప్రమాద బీమా సౌకర్యాన్ని అందించాలని జర్నలిస్టులకు జర్నలిస్టు బందు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఇస్తున్న విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 25 వేల రూపాయలు కల్పించాలని కోరారు. ఈ మహాసభలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదల నగేష్, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ, బిజెపి రాష్ట్ర నాయకులు పల్లెపాటి సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూదగాని హరిశంకర్ గౌడ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఐ ఎస్ డబ్ల్యూ జె వర్కింగ్ కమిటీ సభ్యులు కపిలవాయి రవీందర్, టి జే యు రాష్ట్ర కార్యదర్శి బింగి స్వామి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీజేయు ఆలేరు మండల అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా కార్యదర్శి బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దూడల అంబిక, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కంది చంద్రకళ, గుండాల మండల అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, ఆత్మకూరు మండలం ప్రధాన కార్యదర్శి అజీజ్, రాజాపేట మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నరేష్, భువనగిరి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, ఎండి జహంగీర్, బాపూరావు, అశోక్, రవి, రామయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప గుడికి రూ.25 వేల విరాళం అందజేసిన అనంతరెడ్డి



**వలిగొండ, సెప్టెంబర్ 30(మనం న్యూస్):** మండల పరిధిలోని జాలు కాలువ గ్రామాములో నిర్మించిన అయ్యప్ప దేవస్థానానికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 25వేల రూపాయలు విరాళం అందజేశారు. ఆ గ్రామానికి చెందిన నాయకులు ఎడ్ల మోహన్ రెడ్డి అడగగానే వెంటనే స్పందించి వాకిటి అనంతరెడ్డి విరాళం అందజేసినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బైరు మల్లేశం, రాధారపు దానయ్య, బోయపల్లి మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, పోలు నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగుల నిరవదిక సమ్మెకు సంఘీభావం

## – చలమల్ల కృష్ణారెడ్డి



**చండూరు – సెప్టెంబర్ 30 (మనం న్యూస్) :** అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మెలో పాల్గొని వాళ్లకు సంఘీభావం తెలిపి వారికి అన్నివేళలా వారి సమ్మెకు అండగా ఉంటానని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మండల పార్టీ అధ్యక్షులు కోడి గిరి బాబు మరియు చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దోటి వెంకన్న జిల్లా మాజీ అధ్యక్షులు నలపరాజు సతీష్ సీఐటీయూ మండల అధ్యక్షులు ధనుంజయ గౌడ్, , కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగూరి యాదయ్య, చండూరు పట్టణ యూత్ అధ్యక్షులు అనంతుల నరసింహ, మండల యూత్ అధ్యక్షులు పెండ్యాల విష్ణు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాధక్ , బెల్లంకొడ శేకర్, ఖలీల్, ఆవుల అశోక్, రాపోలు వెంకటేశం, చొప్పరి లింగయ్య, సిలిమాల రాజు , చొప్పరి రాజు, ఆవుల మనోహర్, రాసాల లింగస్వామి, గుణమల సైదులు, ఇటుక శ్రవణ్, నర్సిరెడ్డి, గండు కేశవులు గౌడ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొని వారి సమ్మెకు సంఘీభావం తెల్పడం జరిగింది.

# పాల్వాయి సృజామనికి నివాళులర్పించిన పలువురు నాయకులు



**చండూరు –సెప్టెంబర్ 30 (మనం న్యూస్ ) :** మాజీ రాజ్యసభ సభ్యులు, దివంగత నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సతీమణి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి పాల్వాయి స్రవంతి మాతృమూర్తి పాల్వాయి సృజామని ఇటీవల మరణించడం జరిగినది శనివారం రోజు చండూరు మండలం ఇడికూడ గ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మునుగోడు నియోజకవర్గం ప్రజలు సృజామని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మెడ్రన్ దోబిఘాట్ నిర్మాణం పనులను పరిశీలించిన రజక వృత్తిదారుల సంఘం పైళ్ల ఆశయ్య

**మనం మోత్కూర్ :** ఇటీవల తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శంకుస్థాపన చేసిన మెడ్రన్ దోబిఘాట్ నిర్మాణం పనులను శనివారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి ఆధునికరణ ఉపాధి కల్పన కోసం ఆధునిక యంత్ర పరికరాలతో కూడిన మెడ్రన్ దోబీఘట్ల ప్రభుత్వం నిర్మిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి కల్పన కోసం ఉపయోగించాలని కోరారు. కుల వృత్తుల పథకం దరఖాస్తు చేసిన రజకులందరికీ ఒక లక్ష రూపాయల రుణ వెంటనే అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు 50 ఏళ్ళు నిండిన రజక వృత్తిదారులకు పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని చదువుకున్న పిల్లలకు బీసీ రిజర్వేషన్లు అన్ని రంగాల్లో అమలు చేసి విద్యా ,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు బోడ్డుపల్లి మైసయ్య,యాకయ్య, లక్ష్మయ్య సతీష్ కుసంపెల్లి



ఉప్పలయ్య, కృష్ణ, బోడ్డు పిల్లి సోమయ్య,పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మనం మోత్కూర్ :** స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి, అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కమిషనర్ మాట్లాడుతూ బతుకమ్మ దసరా ఉత్సవాలు దగ్గర్లో ఉన్నందున మరియు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండుట కొరకు ప్రతి వార్డుల్లో మురికి కాలువలలో బ్లీచింగ్ వేయ్యాలని బతుకమ్మ, దసరా పండుగను అన్ని సదుపాయాలతో చేయాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్




బొల్లపల్లి వెంకటయ్య వార్డు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులుగా చిలకమర్రి ఇంద్రచారి నియామకం

**వేములపల్లి సెప్టెంబర్ 30 ( మనం న్యూస్ ):** మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన చిలకమర్రి ఇంద్రాచారిని శనివారం కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. నూతన అధ్యక్షులు ఎన్నికైన చిలకమర్రి ఇంద్రాచారి మాట్లాడుతూ%ొా% ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షునిగా నా పై నమ్మకంతో నియమించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్, నల్గొండ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఎం ఏ హారిఫ్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ కి కృతజ్ఞతలు తెలిపారు. విద్యా సమస్యలపై విద్యార్థుల పక్షాన ఎన్ ఎస్ యు ఐ సైనికుడిలా ఉంటానని వారి సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉంటానని అలాగే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు. నా నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు , నాతోటి ఎన్ ఎస్ యు ఐ,యూత్ నాయకులకు



కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్థిక సహాయం అందజేత



**మనం మోత్కూర్:** మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న జినుకల ఐలయ్య మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం.మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, శనివారం మృతుని భార్య పద్మ కి 10000రూపాయలు దహన ఖర్చుల నిమిత్తం అందజేశారు ఈ కార్యక్రమంలో , రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొండ సోమల్లు, అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ రాం పాక నాగయ్య , మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు పసునూరి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు పసునూరి సోమిరెడ్డి గ్రామ రైతు కోఆర్డినేటర్ ఎన్నం మధుసూదన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు పులుగం దామోదర్ రెడ్డి సాయిలు మచ్చ గిరి రాములు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య మహాసభలో పాల్గొన్న పెద్ద అడిశర్లపల్లి మండల ఆర్యవైశ్యులు

**పెద్దఅడిశర్లపల్లి సెప్టెంబర్30(మనం న్యూస్) :** నల్గొండ జిల్లా పీ.ఏ.పల్లి మండలం వివిధ గ్రామాల నుండి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో బస్సుయాత్రగా వెళ్లి దీక్షలో పాల్గొనడం జరిగింది. ఆర్యవైశ్యుల సాధన సమితి తలపెట్టిన దీక్షలో పాల్గొని ప్రభుత్వం ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. పీ.ఏ.పల్లి మండల ఆర్యవైశ్య అధ్యక్షులు లక్మారపు మల్లయ్య ప్రధాన కార్యదర్శి కుర్నాల శ్రీను కోశాధికారి గట్టు శ్రీను అధ్యక్షతన సభకు బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీరమల్ల పరమేష్,దొడ్డి లక్ష్మయ్య,ఉప్పల కోటి, విండి యాల రామయ్య,మిరియాల సత్యం, మారం కృష్ణయ్య, బత్తు శ్రీను, వంచాల బాబు, నాగేష్, సోమ వెంకటేశ్వర్లు ,వీరమల్ల సతీష్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి హుండీ లెక్కింపు



**భువనగిరి, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతరం పరిధిలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ రెండు నెలల హుండి ఆదాయాన్ని శనివారం లెక్కించారు. ఈ హుండీ లెక్కింపులో నోట్ల రూపకంగా రూ.3,11,570, కాయిన్స్ రూపకంగా రూ. 9,573 మొత్తం రూ.3, 21,143 వచ్చినట్లు ఆలయ ఈవో నరేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ పరిశీలకురాలు సుమతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ శ్రీకాంత్, ఏ శ్రీను, పి వీరయ్య, సిహెచ్ నిత్యానందం, వి గోపి, బి నరసింహ, జి మల్లయ్య ఆర్ రవికుమార్, డి నరసింహ, ఎస్ ప్రకాష్, ఒగ్గు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మనబోలు మండల ఏర్పాటుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు

**చిట్యాల- సెప్టెంబర్ 30( మనం న్యూస్ ):** ఎన్నో రోజుల నుంచి వేచి చూస్తున్నా అమ్మనబోలు మండల కేంద్రం చిరకాల స్వప్న నెరవేర్చిన చారిత్రాత్మక ఘటం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, అమ్మనబోలు సర్పంచ్ బద్దం వరలక్ష్మి రామ్ రెడ్డి ఎంపీటీసీ కొంపెల్లి సైదులు 8 గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు ఇట్లు గిన్నెల శివప్రసాద్ తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

# ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్న మోత్కూర్ బి ఆర్ ఎస్ నాయకులు



**మోత్కూర్ ,సెప్టెంబర్ 30( మనం న్యూస్ ):**

తుంగతుర్తి కేంద్రంలో శుక్రవారం ప్రజ ఆశీర్వాద సభకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రిని30 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ (పొడిగిస్తూ) చేస్తూ ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రితన్నీరు హరీష్ రావు కు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కు గుంటకంట్ల జగదీష్ రెడ్డి కి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ చిత్రపటానికి శనివారం మోత్కూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు,బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి ,మండల పార్టీ మండల అధ్యక్షులుపొన్నెబోయిన రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి,మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నరసింహ రెడ్డి,అడ్డగూడురు మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, బి ఆర్ బిఆర్ఎస్,విద్యార్థి,యువజన,మహిళ విభాగాల నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విహార యాత్రకు తరలి వెళ్ళిన స్నేహితులు

**చింతపల్లి సెప్టెంబర్ 30 ( మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ కు చెందిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు శనివారం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విహార యాత్రకు తరలి వెళ్లారు. ఈ మేరకు వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రకు తరలి వెళ్లారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## –సిఎంవో వీరయ్య

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 30, ( మనం న్యూస్ ):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మరియు సిఎంవో వీరయ్య అన్నారు. శనివారం మండల పరిధిలో ని మొలక చర్ల గ్రామపంచాయతీ స్థానిక ప్రాథమికొన్నత పాఠశాలను మానిటరింగ్ లో బాగంగా ఆయన సందర్శించి విద్యార్థిని విద్యార్థులను మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల టీచర్ డైరీ, వర్క్ బుక్స్ టిఎల్ఎంఎస్ మరియు వివిధ రకాల రిజిస్టర్ లను పరిశీలించినారు . విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సామర్థ్యాలను లక్ష్యాలను వెలికితీయడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి అభినందనియం అని కొనియాడారు.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉత్తమ విద్య లభిస్తుందని కావున గ్రామస్తులు తగువిధంగా ఆలోచించి తమ పిల్లల బంగారు భవిష్యత్తుకై మన గ్రామంలోని మన ఊరు బడిలో విద్యను అభ్యసించే విధంగా





ప్రోత్సహించలని అన్నారు.దుబారా ఖర్చులు తగ్గించుకోవాలని విద్యార్థులకు మంచి భవిష్యత్తును నిర్మాణానికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తగువిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరినారు.అనంతరం .ఆజాది క అమృత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు. ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలను పూలతో అలంకరించి వారిని స్మరించుకోన్నారు.భారతదేశానికి స్వతంత్రం రావడం కోసం దాదాపుగా 200 సంవత్సరాలు బ్రిటిష్ వారితో ఎడతెరిపి లేని ఉద్యమాలు, నిరసనలు నిర్వహించి భారతదేశానికి స్వతంత్రం రావడానికి తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప గొప్ప నాయకులను వారి కృషిని కొనియాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కలిసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ స్వతంత్ర భారతావనికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న జాతీయ నాయకులను స్మరించుకొని వారికి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం గోపి విజయలక్ష్మి వీరేష్ ప్రసన్న రమాదేవి కృష్ణయ్య ఏసు, తదితరులు పాల్గొన్నారు

# కాపుగల్లు పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం

**కోదాడ,సెప్టెంబర్ 30మనం న్యూస్:** కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము నందు ఈ రోజు సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు నంబూరి సూర్యం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశములో భాగంగా సంఘము యొక్క అర్ధ వార్షిక పద్దులను చర్చించడం జరిగింది.అదేవిధముగా రైతుల ఉపయోగార్ధము నిర్మిస్తున్న ధాన్యము నిల్వచేయు 1000మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణ పనులు ఎంత వరకు జరిగాయో వివరించడం జరిగింది.అనంతరం రుణమాఫీ వచ్చిన రైతులకు రుణమాఫీ పొందిన పత్రాలను అందజేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు నల్లూరి రమేష్,ముత్తవరపు వీరయ్య, గుండేబోయిన వీరబాబు,మల్లెల రోశయ్య ,ఏజండ్ల సులోచన,జిల్లా వెంకటేశ్వర్లు,మల్లెల ఆదినారాయణ,పోలంపల్లి అచ్చమ్మ,బాలెబోయిన వెంకటేశ్వర్లు,మార్తి లక్ష్మీ నర్సయ్య మరియు రైతులు ఉన్నం హనుమంతరావు ,వీరబాబు,రాజు,బాబురావు సంఘ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి సెప్టెంబర్ 30( మనం న్యూస్):** అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు .మరియు మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె శనివారం దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల కేంద్రంలో గత 21 రోజులుగా వారి హక్కులకై పోరాటం చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు ప్రకటించి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని– పవన్ కుమార్, స్థానిక సర్పంచ్ డీసీసీ అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణ్, పీఏసీ ఎస్ చైర్మన్ వెంకటయ్య, చింతపల్లి ఎంపీటీసీ సదనాథం, నసర్లపల్లి ఎంపీటీసీ రాములు, గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత హి సేవ కార్యక్రమములో పాల్గొన్న కౌన్సిలర్: శిరీష మోహన్ నాయక్

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 30 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధి లోని మూడవ వార్డులో ఎక్ తారిఖ్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమమును 3 వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ప్రారంభించారు తదనంతరం వారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ అక్టోబర్ ఒకటవ తారీకు ఒక గంట సమయం కేటాయించి వార్డు సభ్యులందరూ కలిసి శ్రమదానం చేసి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా సూచించారు.తదనంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమమును నిర్వహించారు.ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ సిబ్బంది,పారిశుద్ధ కార్మికులు,వార్డు సభ్యులు మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు



# ఫోటోగ్రఫీలో ప్రతి ఒక్కరు రాణించాలి

**:ప్రతి ఒక్కరూ రాబోయే తరాలకు ఫోటోగ్రఫీ గొప్పతనం వివరించండి.**



**కోదాడ,సెప్టెంబర్ 29మనం న్యూస్:** కోదాడ పట్టణ లో ఫోటో ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు అక్టోబర్ 6/2023 నుండి 8/2023 వరకు హైదరాబాద్ కెబిఆర్ కన్వెన్షన్ హాల్ లొ జరిగే ఫోటో ఎక్స్ పో పోస్టర్ ను అవిస్కరించినారు .అనంతరం జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ ని అన్ని రంగాల్లో ప్రభుత్వం ఆదుకోవా సమాజంలో పెరుగుతున్న టెక్నాలజీతో పోటీపడుతూ ఫోటోగ్రాఫర్లు కొత్తదనం నేర్చుకోవాలి. ఫోటోగ్రఫీ అనేది చెరిగిపోని ఒక మధుర జ్ఞాపకాలు అలాంటి వృత్తిలో మన ఉంటూ మన వృత్తిని మనం గౌరవించుకుంటూ దినదినంగా అభివృద్ధి చెందాలి. అలాగనే ఫోటోగ్రఫీలో రోజురోజుకు కొత్తదనాన్ని నేర్చుకోవాలని ఉద్దేశంతో ఫోటో ఎక్స్పో లాంటి ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు ఇలాంటి కార్యక్రమాల్లో అందరూ పాల్గొని కొత్తదనం నేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి,మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్,ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్,అమర్నాథ్ శ్రీను,కోటేశ్వరరావు,వర్మ,హామద్,రమేష్,కృష్ణమూర్తి, న్యూ జెమినీ,ఉపేందర్, మదన్,సైదావేణు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ బీజేపీ అభ్యర్థిగా నాకు అవకాశం యివ్వండి



## – బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోలి ప్రభాకర్

**నకిరేకల్, సెప్టెంబర్ 30,(మనం న్యూస్):** బీజేపీ నకిరేకల్ నియోజకవర్గం అభ్యర్థిగా టికెట్ తనకు వచ్చేలా సహాయ పడాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,, కాసం వెంకటేశ్వర్లు కు శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ లో కలసి తన బయోడేటను సమర్పించిన బీజేపీ ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్.ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలోనే అత్యంత సీనియర్ నాయకుడిగా ఎస్సీ మోర్చాలో ఎన్నో బాధ్యతలు నిర్వర్తిస్తూ,పార్టీ పటిష్టతకు పాటు పడిన నాకు తప్పకుండ అవకాశం కల్పించాలని కోరారు. బీజేపీ ద్వారా అవకాశం దక్కితే నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేసేందుకు శ్రాయశక్తుల కృషి చేసి,పార్టీని గెలిపించి తీరుతానని గోలి ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శులు చేపూరి రాజు,ఆదిమల్ల దేవేందర్,చినేని జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్ తారిఖ్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమము

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 30 మనం న్యూస్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమములో బాగస్వంగా నందికొండ పురపాలక సంఘ పరిది లో ఎక్ తారిఖ్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమమును 12 వ వార్డు లో బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమమును నిర్వహించారు ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ చైర్ పర్సన్ కర్ణ అనూష రెడ్డి గారు ,ఛైర్పర్సన్ సలహాదారు కర్ణ శరత్ రెడ్డిగారు ,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మా నంద రెడ్డి గారు, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఐలయ్య గారు ,విద్యార్థులు, మునిసిపల్ సిబ్బంది మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**– రైతు బంధు,రైతు బీమా పథకాలు దేశానికి ఆదర్శం – పడమటిపల్లి,తాటికోల్ గ్రామలలో రూ.4.70కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**చింతపల్లి సెప్టెంబర్ 30(మనం న్యూస్):** "మన ఊరు –మన ప్రభుత్వం–మన పథకాలు" కార్యక్రమం భాగంగా పడమటిపల్లి,తాటికోల్ గ్రామలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే అధ్యక్షులు రవీంద్ర కుమార్ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం మన ఊరు –మన ప్రభుత్వం–మన పథకాలు" కార్యక్రమం భాగంగా దేవరకొండ మండలం పడమటిపల్లి,తాటికోల్ గ్రామలలో రూ.4.70కోట్ల గ్రామలలో రూ.4.70కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు.పడమటిపల్లిలో రూ.20లక్షల సీసీ రోడ్డు పనులకు,రూ.22లక్షల తో నిర్మించిన రైతు వేదికను, తటికోల్ గ్రామంలో రూ.20లక్షల సీసీ రోడ్డు పనులకు,రూ.22లక్షల తో నిర్మించిన రైతు వేదికను,గొల్లపల్లి వద్ద రూ.3.20కోట్లతో బిటి రోడ్డు పనులకు,రూ.50లక్షల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ల నిర్మాణ పనులకు,రూ.10లక్షల %ాజ% కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు,రూ.5లక్షల మట్టి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆ య ౕ ం న పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మరుపాకుల అరుణసురేష్ గౌడ్,%ాజూ% చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేశ్ గౌడ్,ఎంపీటీసీలు పర్వతాలు,జూలూరు ఉత్తరమ్మ,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు గోపాల్ గౌడ్,ఉప సర్పంచ్ సామల రవి,పల్లా శ్రీకాంత్ రెడ్డి,పల్స కటం గౌడ్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,కొమ్ము రామస్వామి, యాదయ్య, గౌని సత్యనారాయణ,జూలూరు గిరిప్రసాద్,ముత్యాని రవీందర్ రెడ్డి,ముతని రఘుమా రెడ్డి,యాదయ్య,కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,జైహింద్ రెడ్డి,రేపాని ఇద్దయ్య, శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు లక్ష్మయ్య, పాషా,బొడ్డుపల్లి కృష్ణ,సయ్యద్,మల్లేష్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు, సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శనివారం రోజున ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గ్రామాలలో పర్యటించి19 కోట్ల రూపాయలతో బీటీ రోడ్లను శంకుస్థాపన చేశారు. పులిపలుపుల గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున జాయిన్ అయ్యారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ గారు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రజలను అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నాయని కొనియాడారు. అనంతరం పర్యటన ముగించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల అబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, జిఓ 58 లో గల ప్రభుత్వ భూమిలో కట్టుకున్న ఇళ్లకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. ఆయా మండలాల జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపీపీ కర్నాటీ స్వామి యాదవ్, ఎంపీటీసీ ఈదా నిర్మలశరత్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీ పోలగొని సైదులు గౌడ్, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పందుల పవిత్ర శ్రీను, రావీరాల కుమారస్వామి, పల్లెగోని యాదయ్య, జంగిలి సాంబయ్య, జంగిలి నాగరాజు, విజయ్, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరై పాల్వాయి సృజమని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

**మునుగోడు సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలోని ఇడికూడా గ్రామానికి చెందిన మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు (క్రీ శే) గోవర్ధన్ రెడ్డి సతీమణి పాల్వాయి సృజమని దశదినకర్మను శనివారం రోజున వారి నివాసంలో పాల్వాయి స్రవంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి వెళ్లి పాల్వాయి సృజమని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆత్మ శాంతించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేలం పాట లో వినాయకుడి లడ్డును దక్కించుకున్న బీఆర్ఎస్ నేత

**– సంజయ్ దాస్ గౌడ్ – సాత్విక గౌడ్ దంపతులు.**



**చిట్యాల, సెప్టెంబర్ 30(మభం న్యూస్ ):** చిట్యాల పట్టణంలోని ముత్యాలమ్మ గూడెంలో పదవ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలంపాట వేయడం జరిగింది. వేలం పాటలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్– సాత్విక దంపతులు రూ.41,116 లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. స్థానిక కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్ లు సంజయ్ దాస్ గౌడ్ – సాత్విక దంపతులను సన్మానించి లడ్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, యువశక్తి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాల్వాయి సృజమని దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి

**మునుగోడు సెప్టెంబర్30(మనం న్యూస్) :** మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం ఇడీకూడా గ్రామానికి చెందిన మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు ( క్రీ శే ) పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సతీమణి పాల్వాయి సృజమని దశదినకర్మ శనివారం రోజున పాల్వాయి స్రవంతి వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలగలగూడెం గ్రామ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పాల్వాయి సృజమనీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి, మండల వైస్ ప్రెసిడెంట్ మేక ప్రదీప్ రెడ్డి, పెరమళ్ళ ప్రమోద్, సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన టెన్త్ క్లాస్ మిత్రులు

**మునుగోడు సెప్టెంబర్ 30(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని వ్ ు లి వ ల ు వ్ ు ల గ్రామానికి చెందిన పోష బోయిన వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న టెన్త్ క్లాస్ మిత్రులు బీఆర్ఎస్ యువజన నాయకులు పగిళ్ళ రాము ఆధ్వర్యంలో దశదినకర్మకు హాజరై వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 15000 రూపాయలు 25 కిలోల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో. బీఆర్ఎస్ యువజన నాయకులు పగిళ్ళ రాము, శ్రీకాంత్, గణేష్, శివాజీ, స్వామీ, శ్రవణ్, సంతు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

